వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సార్వత్రిక ఎన్నికలకు సర్వ సన్నద్ధం కావాలి-ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రణాళిక బద్ధంగా బందోబస్తు ఏర్పాటుచేయాలి**



చాపాడు, మార్చి 13, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నిలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వ సన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ముందస్థు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటుచేయాలని జిల్లాఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని సీబీఐటి ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికలనేపథ్యంలో 2వ దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళికపై దిశా నిర్ధేశం చేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్లిష్టతర, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డవారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మ్యాంగర్లు, రౌడిషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని సమస్యల గురించి ముందస్థు సమాచారం సేకరిస్తు ఉండాలన్నారు. ఏదైన సంఘటన జరిగినప్పుడు తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. నక్కలదిన్నె పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ- మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన నక్కలదిన్నె, కుచ్చుపాప గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలని జిల్లా ఎస్పీసిద్ధార్ధ్ కౌశల్ పరిశీలించారు. ఎన్నికల సంధర్భంగా ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు భయపడవద్దని పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈయన వెంట మైదుకూరు డీఎస్పీ టి.వెంకటేషులు,మైదుకూరు రూరల్ సీఐ శ్రీనాధ్ రెడ్డి, అర్బన్ సీఐ మస్తాన్, చాపాడు ఎస్ఐ ఆర్వీ కొండారెడ్డి, నియోజకవర్గ స్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి హుండి ఆదాయం

# 18.94 లక్షలు



## రైల్వేకోడూరు నియోజకవర్గంలో పెను మార్పులకు శ్రీకారం టిడిపి ఇన్చార్జ్

**రూపానంద రెడ్డి రాకతో టిడిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**



రైల్వేకోడూరు, అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త:
గత కొన్ని సంవత్సరాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గం దేశం పార్టీ కార్యకర్తల్లో నిరుత్సాహం ఉండేది టిడిపి పార్టీకి కంచుకోటగా ఉన్న కోడూరు నియోజకవర్గం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చెప్పట్టిన నాటి నుంచి నేటి వరకు వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటివరకు హవా సాగిస్తూ ఉండాలి. ఈ సారి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎలాగైనా రైల్వేకోడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి విజయకేతనం ఎగరవేయాలంటూ కార్యకర్తలు గట్టి విశ్వాసంతో ఉన్నారు. టిడిపి రైల్వేకోడూరు నియోజకవర్గం ఇన్చార్జిగా రైపానందరెడ్డిని అదిష్టానం నియమించడంతో టిడిపి నాయకులలోను కార్యకర్తలను నూతన ఉత్సవం ఆనందం కట్టలు తెంపుకొని వచ్చినట్లు తెలుస్తోంది. మంగళవారం స్థానిక పట్టణంలో ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ పరిచయ సమ్మేళన కార్యక్రమానికి వందల సంఖ్యలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు రావడం ముక్కా రూపానంద రెడ్డికి మరియు ఆయన తనయుడు సాయి వికాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా బొక్కెలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఇలాగే కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసే విద్యావంతులకు యువకులకు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే విజయం తదిమంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఐదు మండలాల నుంచి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముక్కా రూపానంద రెడ్డిని కలవటం శాలువాలకు పన్మానించాడం ఆయన తనయుడు సాయి వికాస్ రెడ్డికి శాలువాలు కప్పి సన్మానించడం జరుగుతుంది. వారు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గాల్లో కంటి ఆపరేషన్ లో ఓబులవారి పల్లె, రైల్వేకోడూరు, చిట్వేటి, పునగలూరు, నాలుగు మండలాల్లో వేల మందికి ఆపరేషన్ చేయించడం వారికి కంటి అద్దాలు అందులో రాను పోను సదుపయాలు అన్ని ఫౌండేషన్ తనపున చేయించడం జరిగింది. ఎలాంటి మంచి కార్యక్రమం అయిన మేము ఉంటామంటూ ఆదుకోవడం ముక్కా రైపానంద రెడ్డి కుటుంబ సభ్యులకి అందరికీ పరిపాటిగా మారింది. ఇలాంటి నాయకుడు రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పచెప్పిఇన తెలుగుదేశం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గానికి ఎంతో మేలు చేశారని తెలుగుదేశం నాయకలు కార్యకర్తలు ఈనుకోవడం జరుగుతుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇన్చార్జిని కలవడం రావడం జరుగుతుంది ఇప్పుడు రైల్వేకోడూరు లో తెలుగుదేశం బలపడింది తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని ఆశతో కార్యకర్తలు ఎదురుచేస్తున్నారు.

## అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణం అభివృద్ధి - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మార్చి 13, ప్రభాతవార్త: అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని ఆవులవాండ్లపల్లెలో రూ.25లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, తాగునీటి పైపులైన్ ప్రారంభ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డికి స్థానిక కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు అయ్యవారురెడ్డి, ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 10, 11 మాసాలలోనే పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం, మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలో రూ.20 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. సుందరమైన రహదారుల నిర్మాణాలతో పట్టణానికి మరింత శోభ వచ్చిందన్నారు. ఆవులవాండ్లపల్లెలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి శ్యాం, ఫయాజ్ అహ్మద్, వీరభద్రస్వామి, ఆలయ కమిటీ సభ్యుడు రత్నశేఖర్‌రెడ్డి, జానం రవీంద్ర యాదవ్, రియాజ్, నేలపాటి వెంకటేష్, నవాజ్ అలీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జీఎండీ ఇర్షాద్, మాజీ కౌన్సిలర్ ఆనంద్‌రెడ్డి, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కి, దేవేంద్ర, కొత్తిమీర ప్రసాద్, మన్సూర్, ఫైరోజ్, ఖాజా, జావీద్, అమీర్, మాసాపేట ఏవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి హింసాత్మక సంఘటనలు రీపోల్ లేని ఎన్నికలే లక్ష్యం కావాలి - నోటిఫికేషన్ రాగానే ఈసిఐ మార్గదర్శకాలను అమలు చేయాలి



రాయచోటి, మార్చి 13, ప్రభాత వార్త :
ఎలాంటి హింసాత్మక సంఘటనలు రీ పోల్‌కు చోటు లేని ఎన్నికలే లక్ష్యం కావాలని స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణ ఎన్నికలకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి 2024 సాధారణ ఎన్నికల నిర్వహణ సంసిద్ధత, చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పి కృష్ణారావు, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయగానే మోడల్ కోడ్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలన్నారు. నగదు, మద్యం రవాణా మెటల్ వస్తువుల రవాణాపై నిఘా పటిష్టం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ సత్యనారారయణరావు, ఎస్‌టిసి వెంకటసుబ్బయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## అన్ని పార్టీలు ఏకమై వచ్చిన విజయం వైసీపీ దే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, మార్చి 13 ప్రభాతవార్తః వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అన్నిపార్టీలు ఏకమై వచ్చిన విజయం వైసీపీదేనని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడి అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వందశాతం అమలు చేశామన్నారు. 2లో




## టిడిపికి ఓటేస్తే అన్నివిధాలా రాయచోటి అభివృద్ధి

**- టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయండి - టిడిపి అభ్యర్థి మండిపల్లి**



రాయచోటిటౌన్, మార్చి 13, ప్రభాత వార్త :
రాయచోటి నియోజకవర్గం ఓటర్లు త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే రాయచోటి నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం 9,11,12 వార్డులలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, మీకు అన్ని వేళలా అహర్నిశలు పని చేస్తానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ఓటర్లకు భరోసా ఇచ్చారు. నాలుగు సార్లు వైసిపి తరపున ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు చేసింది శూన్యమని ఓటర్ల దృష్టికి తీసుకొచ్చారు. తెలుగుదేశం పార్టీ విజయానికి తప్పకుండా పని చేస్తానని పలువురు ఓటర్లు రాంప్రసాద్‌రెడ్డికి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లీం మైనార్టీ సోదరులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు మళ్లీ ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. రాముడును ఆదరిస్తున్న మైనార్టీలు రాయచోటి పట్టణం కొత్తపల్లిలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని పలువురు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. కొత్తపల్లి పరిసర ప్రాంతాల్లోని ముస్లీం మైనార్టీ సోదరులు తెలుగుదేశం కార్యకర్తలను కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇవ్వడం ఓట్లు దండుకున్న నాయకులు ఈ ప్రాంత అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైయిందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి చేయకుండా నాయకులు అభివృద్ధి చెందారని మైనార్టీ సోదరులు ఆరోపించారు. పేద మహిళలకు 60,000 వేలు ఆర్థిక సాయం పట్టణంలో 3,4 వార్డులలో రెండు రోజుల కిందట ప్రచారం చేస్తున్న సందర్భంలో పేద ముస్లీం మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఇళ్లు కూడా లేని ఆమెకు పిల్లలకు స్కూల్ ఫీజు చెల్లించలేదని దుస్థితిలో ఉండడంతో రాంప్రసాద్‌రెడ్డి చలించిపోయి ఆమెకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా 60వేలు రూపాయలు అందజేశారు. దీంతో పలువురు మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు.









## ప్రచారాల్లో కవ్వింపు చర్యలకు పాల్పడొద్దు - రాజకీయ పార్టీలకు పెద్దల హితవు



ఓబులవారిపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాలలో వ్యక్తిగతంగా ప్రధాన పార్టీల రాకీయ నాయకులు గృహాల వద్ద ప్రచారాల్లో కేరింతలు, కవ్వింతలు గొడవలకు దారి తీసే సంఘటనలు చేయరాదని రాజకీయ పెద్దలు హితవు పలుకుతున్నారు. బుధవారం ముక్కావారిపల్లి గ్రామంలో వైసీపీ గడప గడపకు కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఇంటి వద్ద వైసీపీ శ్రేణులు నాయకులు గట్టిగా అరుపులు, కేకలు వేస్తూ తప్పెట్ల మేళాలతో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ఏ ఒక్కరినీ ఉద్దేశపూర్వకంగా కేరింతలు చేయరాదని పెద్దలు అంటున్నారు. పోలీసులు ఉన్నప్పటికీ అక్కడ కొంచెం గందరగోళం నెలకొంది. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని పలువురు కోరుతున్నారు. ఏది ఏమైనా కొందరు పెద్దలు పార్టీలు కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉంటూ తమ ప్రచారాలు చేసుకోవాలని హితవు పలికారు. అలాగే గొడవలకు, దూషణలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు.

## భవనకార్మికుల సహాయ నిధుల పైన సామాజిక తనిఖీ

ప్రొద్దుటూరుఅర్బన్,మార్చి13,ప్రభాతవార్త.

భనకార్మికుల సంక్షేమ మండలి ద్వారా ఇన్సూరెన్సు పథకం పేదకార్మికులకు చాలా ఉపయోగకరం అని కార్మికశాఖ సహాయ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు.ప్రొద్దుటూరు మండల పరిధిలోని భవనకార్మికుల సహాయ నిధులు పైన సామాజిక తనిఖీ క్రపజావేధిక బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్మికశాఖ సహాయకమీషనర్ మాట్లాడుతూ 2018-19,2019-20 ఆర్థిక సంవతంసరంనకు సంభంధించి కార్మిక ఇన్సూరెన్సు పథకం ద్వారా భీమా,ఆడపిల్లల పెళ్ళి కానుక,ప్రసూతి సహాయ నిధులు పైన సామాజిక తనిఖీ నిర్వహించటం జరిగిందని నిధుల దుర్వినియోగం జరగలేదని తెలిపారు.ఈసామాజికతనిఖీ యస్ఆర్‌పిలు లక్ష్మీనారాయణ,మూర్తి ఆద్వర్యంలో 17 లక్షల 60వేల రూపాయల నిధులు వినియోగంపైన నలుగురు డిఆర్‌పిలు శ్రీనివాసులు,శరత్‌కుమార్,అక్కులప్ప,దిలీప్‌కుమార్‌లు అబ్దిదారులను కలిసి వారికి నిధులు అందినది లేనిది వాచారించి నివేధికలను ప్రజావేధికలో సమర్పించారు.ఈకార్యమ్రంలో ఏయన్‌ఓ లోకపావని తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి



ఖాజీపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండలంలోని అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదరణ సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 25మంది విధ్యార్థులకు ఉచిత పరీక్షా సామాగ్రి పంపిణిచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సచివాలయం సెక్రటరీ హాజరై మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి క్రమశిక్షణతో రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మంచి పేరు తీసుకొనిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, భాస్కర్, ఆదరణ సేవాసంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, కుండా మాధవ, విష్ణువర్ధన్,నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ ఉపేంద్ర, వీర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..పట్టించుకోని అధికారులు



ఖాజీపేట, మార్చి 13, ప్రభాతవార్త: ఖాజీపేట మండల పరిధిలో పలుచోట్ల విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. ప్రమాదకరంగా పడి ఉన్న స్థంబాలను విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో సుంకేసుల గ్రామానికి శంకరయ్య కొట్టాల మధ్యలో రోడ్డుకు పక్కనే ఓ స్థంబం విరిగిపడి వారం రోజులు అవుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.దీంతో చెట్లపై విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. విద్యుత్ స్థంబం రోడ్డుపై పడి పాదాచారులు, వాహణదారులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఖాజీపేట-కమలాపురం మెయిన్ రోడ్డుకావడంతో ప్రతి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

## ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైసీపీకే ఓటు అడిగే అర్హత ఉంది ప్రజలకు మేలు చేయని టిడిపికి ఓటు అడిగే అర్హత ఎక్కడిది ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైసీపీకే ఓటు అడిగే అర్హత ఉందనిగత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో ఏ మేలు చేయని టిడిపికి ఓటు అడిగే అర్హత లేదని ఎక్కడిదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 35వ వార్డులో కౌన్సిలర్‌పిట్టా బాలాజి వైసీపీ మహిళానేత భద్రమ్మ ఆధ్వర్యంలోనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా ప్రతి గడపకు వెల్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 2014 నుండి 19వరకుచంద్రబాబు పాలనలో చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమం స్పష్టం చేసి ఓటు అడిగేందుకు ప్రజల ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు రెడ్డి, వైసీపీ రాష్ట్రఅదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, వైసీపీ నాయకులు షేక్ అక్రమ్, ఎద్దుల రాయపురెడ్డి, మరియు మహిళా వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలి



దువ్వూరు, మార్చి 13, ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టి రైతులకు ఉపయోగకరంగా ఉండాలని ఏపీఓ వసంతకుమార్ అన్నారు. బుధవారంస్థానికఎంపీడీఓకార్యాలయంలోని సభాభవణంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. వ్యవసాయ పనులు పూర్తి అయినందున ఉపాధి హామీ ద్వారా కూలీలకు ఉపాదికల్పించాలన్నారు. అలాగే ఉపాధిహామీకి సంబంధించి రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి హుండి ఆదాయం 18.94 లక్షలు



బ్రహ్మంగారిమఠం, మార్చి 13 ప్రభాతవార్త : జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధానం నందు బ్రహ్మంగారికి కానుకల రూపంలో హుండి ద్వారా మహా శివరాత్రి పండుగ సందర్భంగా హుండీలు లెక్కించగా 18,94,524రూపాయల నగదు, 9 గ్రాముల బంగారు, 495 గ్రాముల వెండి ఆదాయం వచ్చినట్లు ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ తెలిపారు. ఈ లెక్కింపునకు దేవాదాయ శాఖ సూపరింటెడెంట్ తిరుమలరెడ్డి, పూర్వపు మఠాధిపతి భార్య మారుతి మహాలక్షుమ్మ, వారి కోడలు లక్ష్మి భ్రమరాంబిక, వారి కుమారుడు వీరంబోట్లయ్య,దత్తాత్రేయ స్వామి వారి సమక్షంలో భక్తులు , ఆలయ సిబ్బంది కందిమల్లాయపల్లె గ్రామస్థులు మేనేజర్ ఈశ్వరయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలి



బద్వేలు , మార్చి 13 ప్రభాతవార్త : భూ కబ్జాదారులనుంచి భూములన స్వాధీనం చేసుకుని వాటిని పేదలకు పంచి పెట్టాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు.ఈ సందర భంగా వారు మాట్లాడుతూ బద్వేలు, గోపవరం మండలాలలో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని , విలువైన ఈ భూములకు దొంగపట్టాలు, పాస్‌పుస్తకాలు చేయించుకుని ఆన్‌లైన్‌లో ఎక్కించుకుంటున్నారని వాపోయారు. పేదలు మాత్రం మూడు సెంట్లు ఇంటి స్థలం కావాలని అడిగితే మాత్రం సెంటు భూమి కూడా లేదంటూ రెవెన్యూ అధికారులు వారిని నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారన్నారు. కొత్తపలి పొలం సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం గుడిసలు వేసుకున ఉండగా ఆ భూములపై కొంతమంది దళారి వ్యవస్థలు భూ కబ్జాదారులు ఆక్రమించుకుని గుడిసెలు వద్దకు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని అలాంటివారి పై చర్యలు చేపట్టాలని తహశీల్దారుకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పివి.రమణ, జయరాజు, దుర్గమ్మ, రామసుబ్బమ్మ, తిరుపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి - జెసి



రాయచోటి, మార్చి 13, ప్రభాత వార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం దేశ ప్రధాని నరేంద్రమోదీ సిఎం - సూరజ్ జాతీయ పోర్టల్ లాంచ్ కార్యక్రమంలో భాగంగా దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 510 జిల్లాలకు చెందిన పథకాలు లబ్దిదారులతో దూరదర్శన్‌లో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జెసితో పాటు సోల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బిసి కార్పొరేషన్ ఇడి జయసింహ, యుబిఐ రీజనల్ మేనేజర్ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 1270 మంది లబ్దిదారులకు సంబంధించి సబ్సిడీ రుణాల 15.40 కోట్లకు సంబంధించి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో రుణాలు పొందిన లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 88లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



ప్రొద్దుటూరు, మార్చి 13, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద కొత్తపల్లి, నరసింహాపురం గ్రామాలలో దాదాపు 88లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాద్ రెడ్డి బుధవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో రోడ్డు, కాల్వల నిర్మాణానికి 40లక్షల రూపాయల అంచనా వ్యయంతో, నరసింహాపురంలో మినరల్‌వాటర్ ప్లాంట్ నిర్మాణానికి 6లక్షలతో, రోడ్డు, కాల్వల నిర్మాణానికి 42లక్షల రూపాయల వ్యయంతో భూమిపూజ నిర్వహించామని వివరించారు. గత టిడిపి పాలకులు నియోజకవర్గంలో పూర్తిగా అభివృద్ధిని విస్మరించారనిఅన్నారు. వైకాపా అధికారం చేపట్టిన అనంతరం గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సచివా లయ నూతన భవణాలు, పాఠశాలల రూపురేఖలు మార్చుట, రైతు భరోసాకేంద్రం నూతన భవణాలు, వైయస్సార్ గ్రామీణ వైద్య చికిత్స కేంద్రాల భవణాలు గ్రామీణ ప్రాంత రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రజలు గత టిడిపి పాలనకు, వైసీపీ పాలనకు తేడా గమనింఓట్లేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శిపోరెడ్డినరసింహారెడ్డి,రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, వైసీపీమండలకన్వీనర్‌మార్తల ఓబులరెడ్డి, స్థానికవైసీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాసుల రెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే



దువ్వూరు, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని చల్లబసాయిపల్లె తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద సుమారు 36లక్షల రూపాయలతో నిర్మించిన మినీ పార్కును బుధవారం మైదుకూరు శాసనసభ్యుడు ఎస్.రఘురామి ఎరెడ్డిప్రారంభించారు. రిజర్వాయర్ వద్ద పర్యాటకులకు సేద తీరేందుకు గాను ఉపాధి హామీకి సంబంధించి 10లక్షల రూపాయలు అలాగే కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి వారిచే 26లక్షల రూపాయలు మొత్తం 36లక్షలరూపాయలతో పార్కులో సిమెంట్ రొడ్డు, చెట్ల పెంపకం అలాగే చుట్టూ ప్రహరి గోడలను నిర్మించారు.. పూర్తి అయిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుగంగరిజర్వాయర్ వద్ద మినీ పార్కు నిర్మించడంతో పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉంటుంన్నారు. పార్కు నిర్మించడంలో మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి చొరవ తీసుకొని పనులు పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలోతెలుగుగంగ ఎస్ఈ శాదర, సర్పంచ్ చంద్రకళ, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, బిమఠం జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, సర్పంచ్ మహబుబ్ షరీఫ్, ఎంపీటీసీ శ్రీనివాసుల రెడ్డి, గోపిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

### సబ్ స్టేషన్లలో ఉద్యోగులను బదిలీ చేయించి కొత్తవారిని నియమించడం సరికాదు

## టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త: ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రతి రోజు చెబుతున్న అభివృద్ధి కేవలం మాటలకే పరిమితమైందని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు అన్నారు. బుధవారంస్థానిక కొర్రపాడు రోడ్డులోని అన్నా క్యాంటీన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధి అంటూ కేవలం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. తాను గత 4రోజులుగాఅమృతనగర్‌లో పర్యటిస్తే గుంతలు, మురుగునీరు, పారిశుద్ధ్య లోపం, అపరిశుభ్రత వాతావరణమే కనిపిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు ఆయన మాట వినలేదని ఇటీవల బదిలీపై వచ్చిన మున్సిపల్ కమీషనర్‌నుసైతం వెంటనే బదిలీ చేయించారని గుర్తు చేశారు. ప్రొద్దుటూరు పరిధిలోని 3సబ్ స్టేషన్‌లలో ఉద్యోగాల నియామకం అంటూ ఒక్కడ వారిని బదిలీ చేయించి కొత్తవారిని నియమించడం కోసం లంచాలు కూడ తీసుకుంటున్నరని,ప్రజలు మోసపోరాదని సూచించారు. ప్రొద్దుటూరులో టిడిపి టికెట్ ఎవరికి ఇచ్చినా సమిష్టిగాకృషి చేసి గెలుస్తామన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పదే పదే సొంత నిధులతో మసీదుల నిర్మాణం, ఇమాం, మౌజలు ఇంటి నిర్మాణానికి సహాయం అంటున్నారని,కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంవారికి ఇళ్ల పట్టాలు అందిస్తే ఈయన చేసినట్లు మాట్లాడటం, గత 5సంవత్సరాలుగా వారి పాలనలో పట్టించుకోకుండా ఎన్నికల ముందు పట్టించుకోవడం వెనుక ఆంతర్యంఏమిటో అన్నారు. ప్రొద్దుటూరు ఉర్దూ లైబ్రరీని సచివాలయంగా మార్చడం, ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ ఏమైందని ప్రశ్నించారు. కడప హజ్‌హౌస్ టిడిపి హయాంలో నిర్మిస్తే దానిని నిరూపయోగంగా మార్చింది వైసీపీ వారే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను బుధవారం జిల్లా స్త్రీ మరియు శిశుసంక్షేమ అధికారి శ్రీ లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగాకాళహస్తయ్య వీధి, సున్నంబట్టి వీధి, సూపర్‌బజార్, వాస్తు కాంప్లెక్స్-2, స్కారెంజర్స్ కాలనీ, తదితర అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం ఆమె ఎన్జీఓ హోంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న లోపాలను సరిచేసుకొని, జిల్లాను ముందు స్థాయిలో నిలపాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏ పార్టీ తరపున ప్రచారం చేయరాదని సూచించారు.

## గాయపడిన మహిళ మృతి

దువ్వూరు, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరు కృష్టియన్ వాడకు చెందిన శిరివెల్ల సుశీలమ్మ(59) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఎస్ఐ శ్రీనివాసులుతెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 9వ తేదిన సుశీలమ్మ చర్చి వద్ద రోడ్డుపై నిలబడి ఉండగా దువ్వూరు వైపు నుండి గుడిపాడుకు పోవు మోటార్ సైకిల్ అతివేగంగా ఢీ కొంది. దీంతో ఆమెకు గాయాలు కాగాచికత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికత్స కొరకు కడపకు తరలించారు. కడపలో చికత్స పొందుతూ బుధవారం మరణించినట్లు పేర్కొన్నారు. కుమారుడునవీణ్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ట్రైన్‌లో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

ముద్దనూరు, మార్చి 13, ప్రభాతవార్త: తిరుపతి హుబ్లీ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో జనరల్ బోగిలో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి యర్రగుంట్లలో బుధవారం మరణించాడు. ఇతని వయస్సు సుమారు 55 నుండి 60సంవత్సరాల ఉంటుందనిరైల్వే పోలీసులు తెలిపారు. ఇతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, చేతికి ఆంజనేయ స్వామి బొమ్మ పచ్చబొట్లు ఉందని, ఎవరైన గుర్తుపడితే ఎర్రగుంట్ల రైల్వే పోలీస్ వారికి 94406 27658 అనే నంబరుకుతెలియజేయాలన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్, సంఘ సేవకురాలు రజనీమూర్తిని ఘనంగా సన్మానించిన డైరెక్టర్ ఇలియాస్



కడప కార్పొరేషన్, మార్చి 13, ప్రభాతవార్త: 16 సంవత్సరాల క్రితం క్రితం రజనీ మూర్తి ఖతార్‌లో ఫ్రెంచ్ టీచర్‌గా పని చేశారని రజనీ భర్త బాలకృష్ణ మూర్తి విశ్వనాథం జీసీసీ (గల్ఫ్) ఖతార్, కువైట్, దుబాయ్, ఒమాన్ దేశాలకు జనరల్ ఎలక్ట్రానిక్ (జీఈ) కంపెనీలో రీజనల్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారనిఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ తెలిపారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్, సంఘ సేవకురాలు రజనీ మూర్తిని ఘనంగా సన్మానించిన డైరెక్టర్ ఇలియాస్, ఖతార్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ఆర్టీఎస్ సభ్యులు దొండపాటి శశికిరణ్, వర్గిల్ బాబు, మనీష్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు నాగరాజు, ఖతార్ కోకన్వీనర్ జాఫర్ హుసేన్, కె.లక్ష్మణ్, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు నల్లి నాగేశ్వరరావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి రక్షక బటుడు ఉదార సహాయం



కలికిరి, మార్చి 13, ప్రభాతవార్త: అతను ఒకసాధారణ హోంగార్డు. అయినా మానవత్వంతో కూడిన మంచి మనసున్నది. ఈ మంచి మనస్తత్వమే ఒక దివ్యాంగుడికి ఉదార సాయం చేయడానికి మనసు వచ్చింది. కలికిరి పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా బి.మధుసూదన్ బాబు (1803) హోంగార్డుగా విదులు నిర్వహిసత్తున్నాడు. నిత్యం కలికిరి క్రాస్ 4రోడ్ల కూడలిలో విధులు నిర్వహిస్తుంటాడు. అక్కడ చిన్నబ్బ అనే ఓ దివ్యాంగుడు నడవలేక నడవలేక ఇబ్బందులు పడుతుండే వాడు. అతన్ని చూసి హోంగార్డు మనసు చలించింది. అతనికి ఎలాగైనా సాయం చేయాలని అనుకొని 3 చక్రాల వీల్ చైర్‌ను ఉదార సాయంగా అందించాడు. దీంతో ఆ దివ్యాంగుడి కళ్లలో ఆనందం నింపింది. దివ్యాంగుడిని ఆదుకున్న హోంగార్డు మదుసూదన్‌బాబును పలువురు అభినందించారు. నాలుగు రోడ్ల కకూడలిలో ఎందరో అధిక సంఖ్యలో సంచరిస్తుంటారు. అయినా ఆ దివ్యాంగుడిని పట్టించుకున్న పాపాన పోలేదు. అతనికి సాయం చేసిన హోంగార్డును పలువురు ప్రజా ప్రతినిదులు, మండల స్థాయి అధికారులు సైతం హోంగార్డును అభినందించారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహం, హాస్టల్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జీ

కడప లీగల్, మార్చి 13, ప్రభాతవార్త: కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని మరియు హాస్టల్‌ను, తరగతి గదులను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఏ ఏ తరగతులు అభ్యసిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వసతి, తరగతి గదులను, వంట శాలను పరిశీలించారు. అనంతరం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్య, విద్య విషయాలపై తగు జాగ్రత్తలు వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్,జిల్లాప్రొహిబిషన్ ఆఫీసర్, కడప వైద్యాధికారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

**- నేడు సీహెచ్‌సీ నూతన భవన ప్రారంభోత్సవం- మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర**



తంబళ్లపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల చేతుల మీదుగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పంపిణీతో పాటు సీహెచ్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర విలేకరులకు తెలిపారు. ఈ విషయాలపై బుధవారం ఉదయం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యతో కలిసి తంబళ్లపల్లె సీహెచ్‌సీ నూతన భవన నిర్మానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాకు మండలంలోని మహిళా సంఘాలు, చేయూత లబ్ధిదారులు, జగనన్న పట్టాదారు లబ్దిదారులు, వాలంటీర్లు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని చౌడేశ్వర విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు.

## గిరిజన తండాలలో కల్పనకు నృత్యాలతో స్వాగతం

తంబళ్లపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల శివార్లలోని పెద్దమండెం మండలం మండలవారిపల్లె, దిగువపల్లి పంచాయతీలోని గిరిజన తండాలలో బుధవారం తంబళ్లపల్లె తెదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన తండాలలోని మహిళలు తమ సంప్రదాయ దుస్తులను ధరించి కల్పనకు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతీయరహదారి నిర్మాణంనకు చెట్లు నిర్మూలన కొరకు పారెస్టు అధికారు సర్వే

రాజుపాళెం,మార్చి13,ప్రభాతవార్త. మండల పరిధిలోని చాగలమర్రి-వేంపల్లె జాతీయరహదారి నిర్మాణం కు అడ్డువచ్చే చెట్లను బుదవారం పారెస్టు అధికారులు సర్వే నిర్వహించి వాటి వయస్సు,చుట్టుకొలత,ఎత్తు,కొలతలు తీసుకొని వాని విలువ అంచనాలు తయారుచేనున్నట్లు పారెస్టు బీట్ అధికారి పద్మనాభయ్య తెలిపారు.ఈనివేధికను ప్రభుత్వంనకు సమర్పించనున్నట్లు తెలిపారు .రహదారికి అడ్డువచ్చే చెట్లు ప్రభుత్వం స్థలంలో ఉన్నవా లేక ప్రవేటు స్థలంలో ఉన్నది,రహదారి ప్రక్కన ఉన్నది రెవిన్యూ అధికారుల ద్వారా నివేధికలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా రహదారి నిర్మాణంనకు పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు చకచకా శాఖాపరమైన అధికారులు ఎవరిపనులు వారు చేస్తూ ఉండటంతో త్వరలో పనులు మొదలౌతాయని ప్రజలు ఆశాబావంను తెలుపుతున్నారు.

## ఆలయ నిర్మాణాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయి

సంబేపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఆలయ నిర్మాణాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నమయ్య జిల్లా కలెక్టరు అభిషెక్త్ కిశోర్ వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, రాష్ట్ర కార్మిక కర్మాగారం బాయిలర్లు వైద్య సేవలు శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా.హరి, జవహర్‌లాల్ అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. బుధవారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంపెద్దబిడికిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత నూతన విగ్రహావిస్కరణ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలోరాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, డ్వామా ప్రాజెక్టు అధికారి మద్దిలేటి, అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖాధికారి విశ్వనాథ్, సంబేపల్లె ఎమ్మార్వో శ్రీనివాసులు,ఎంపీడీవోనిర్మలాదేవి, గ్రామంలోని ప్రముఖ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా వీడ్కోలు సమావేశం



చిట్వేలి, మార్చి 13, ప్రభాతవార్త: చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరం పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులతో బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం సరస్వతీ పూజ కార్యక్రమం అనంతరం చిట్వేలి మానవతా స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నాయకులు, పాఠశాల కమిటీ ఛైర్మన్ రెడ్డమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## కుమ్మర మొల్ల జీవితం మహిళా లోకానికి ఆదర్శం

**- మొల్ల జయంతి వేడుకలో చిట్వేలి సీడీపీవో రాజేశ్వరి**



చిట్వేలి, మార్చి 13, ప్రభాతవార్త: మొల్ల జీవితం మొత్తం మహిళా లోకానికే ఆదర్శమని చిట్వేలి సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు కార్యాలయంలో తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుంధరమ్మ, గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖారాణి, జీఎంఎస్‌కే స్వర్ణలత, అటెండర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల



చిట్వేలి, మార్చి 13, ప్రభాతవార్త: చిట్వేలి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన వైఎస్ఆర్ చేయూత 4వ విడత పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మమిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం చెప్పిన మాట చేయూత మొత్తాన్ని చెల్లించారన్నారు. ఈ దశలో చిట్వేలి మండల వ్యాప్తంగా రూ.3.51కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు ఎల్వీ మోహన్‌రెడ్డి, ఎంపీపీ చంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, కోఆప్షన్ సభ్యులు అన్సర్ బాషా, డ్వాక్రా ఏరియా కోఆర్డినేటర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

